# పా-పాల సరఫరా

## పోతుకూచి సాంబశివరావు

తెల్లవారుజాము నాల్గుగంటలు.

పాల లారీ శబ్దంచేసి వచ్చింది.

పాలబూతులో పాలసీసాల ఖంగు ఖంగు శబ్దాలు వినిపిస్తున్నాయి మగత నిద్ర జనానికి.

ముత్తాలు లేచి చీరసర్దుకుని, ముఖం కడుక్కుని, కొప్పు సవరించుకొని, ఖాళీ సీసాలపాలసంచీ పట్టుకొని పాలబూతుకు బయలుదేరింది తన గుడిసెవదలి—

కొంచెం ఆలస్య మయిందేమో అర్జంటుగా పాలు కొనుక్కునే జనం వచ్చి వెళ్ళిపోయారు.

రంగడు సిగరెట్టు కాలుస్తూ నిలుచున్నాడు.

'ఏం ముత్తాలూ! ఆలస్య మయిందే! అన్నాడు.'

'మె - మెలకువ రాలేదు' అంది ముత్తాలు నత్తిగా.

'ఎందుకొస్తుందిలే - మబ్బుగా చలిగా వుందిగా - మగాడి ప్రక్కలో వెచ్చగా వుంటే ఎలా రాబుద్ధేస్తుంది' అంటూ గునిసాడు రంగడు.

'పోరా! ఏ - ఏటాగోల' అంది ముత్తాలు నవ్వుతూ.

'ఇది నాగోలే అం ఇయాల నా ముద్దు లేటయింది గదా అని' అంటూ రంగడు అటు ఇటు చూసి ముత్తాలు కొంగు లాగాడు.

'ఊ-ఊరుకోహే' అంది ముత్తాలు గోముగా.

'ఎన్ని సీసా లేమిటి' అంది ముత్తాలు ఖాళీ సీసా లందిస్తూ

'ఆరు సీసాలు-పది సీసాలు చేసి పెట్టానుగా-నీ కోసం నవ్వాడు రంగడు

ముత్తాలూ నవ్వింది.

రంగడు సీసాలసంచి ముత్తాలు భుజాని కెక్కిస్తూ భుజం అంతా తన శరీరంతో వెచ్చగా రాసుకున్నాడు. గట్టిగా ఆమెను పట్టుకుని ఒక్క నిమిషం పట్టూర్చి, ముత్తాలును వదిలేశాడు.

ముత్తాలు నడుస్తోంది పాలసరఫరాకు కాలి కడియాలు ఘల్లుఘల్లు మంటున్నాయి. సీతారామయ్య గారింటికి వెళ్ళి కాలింగుబెల్లు నొక్కింది.

బెల్లు మ్రోగగానే సీతారామయ్య నగ్నవక్షంతో, పంచెతో వచ్చి తలుపు తీసాడు.

'ఇదుగోండి పా-పాల సీసా' అంది ముత్తాలు నవ్వుతూ.

'లోపల పెట్టవే' అన్నాడు సీతారామయ్య.

రోజూ సీతారామయ్య భార్య వచ్చేది సీసా తీసుకోడానికి. కాని, ఈ రోజు అనుకుంటూ ముత్తాలు ముందు గదిలోకి నడిచింది సీతారామయ్య వెంట వెళ్ళి ముత్తాలును వెనకనుంచి వాటేసుకున్నాడు.

'వ-వదలండి' అంటూ లొల్లి చేసింది

'ఊరుకోవే.... ఈ వేళ మా ఆవిడ లేదుగ' నవ్వాడు సీతారామయ్య.

'బా-బాగుంది వరస' అంటూ చిలి

పిగా చూస్తూ ముత్తాలు గబగబ గుమ్మం దాటి నడిచేసింది,

'ఓరి తస్సాదియ్యా - పట్టేశాడు - బాపనయ్య - పోనీలే బాగుంటాడు'అను కొని నవ్వుకుంది - ముత్తాలు.

వెంకన్న చౌదరి గారింటికి వెళ్ళి తలుపు తట్టినది. వారి అబ్బాయిపాండు రంగ చౌదరి తలుపుతీశాడు. గది అంతా పుస్తకాలతో చిందరవందరగా వుంది. పాలసీసా అందిస్తూ ప - పరీచ్ఛలా బాబయ్యా అంది. అవునే 'చదివి చదివి ఒళ్ళంతా వేడెక్కి పోతోంది అంటూ పాండురంగచౌదరి ముత్తాలు చెయ్యి పట్టుకు లాగాడు.

'ఉష్' అంటూ ముక్కుమీద వేలేసు కుంది ముత్తాలు నవ్వుతూ.

'పర్వాలేదు - మా నాన్న అమ్మ నిద్ర పోతున్నారు' అంటూ వసిగాడు పాండురంగ.

బలే - బలే పరీచ్ఛలుపోతాయి - నడుపుకో బాబూ' అంటూ - నవ్వుతూ కదలిపోయింది ముత్తాలు.

దారిలో వెంకన్న చుట్ట కాల్చుకుంటూ వలకరించాడు. 'నీ మొగుడు ఊళ్ళో ఉన్నాడటే' అంటూ.

'ఉన్నా-న్నా-డులే' అంది ముత్తాలు 'తస్సాదియ్యా లేకపోతే వీడు' ఇంటికి తగులడతాడేమో' అనుకుంది ముత్తాలు,

'అమ్మగారూ పాలు'అంది ముత్తాలు సోమమ్మగారింటి దగ్గర.

అవిడ ముఖం నులుపుకుంటూతలుపు తీసి, ఖాళీసీసా అందించి, పాలు తీసు కుంటూ ఏమే నిన్న పాలలో కప్పపిల్ల పడివుందే - ఎలా వచ్చింది పాలన్నీ పారపోసాను' అంది సోమమ్మ.

'నాకేంతెల్సు' - మీ తూము కాల్వ లోంచి - క-కప్ప- ఎగిరి-పా — పాల గిన్నెలో - ప-పడిందేమోనండి' అంది ముత్తాలు నవ్వుతూ సోమమ్మ మూతి విరుచుకుంది

రామారావుకు క్రొత్తగా పెళ్ళయింది వాళ్ళను లేపవద్దని అదేశం - ముత్తాలు పాలసీసా వాళ్ళింటి గుమ్మంవద్ద వది లేసింది - పాపయ్య మంచం మీద రోగి - తిన్నగా తీసికెళ్ళి ఆయన ప్రక్కవద్ద పాలసీసా పెట్టి వచ్చింది ముత్తాలు.

ఇలా ముత్తాలు పాలసరఫరా పూర్తి చేసేటప్పటికి ఆరుగంటలయింది. ముత్తాలు తనగుడిసెలోకి చేరింది. నీకు ఇంకా నిద్రేనా!'అంటూ అంది ముత్తాలు మగడిని లేపుతూ

'ఇటురాయే!' అంటూ ముత్తాలు చీర పట్టుకులాగి ప్రక్కలో పడేసుకున్నాడు. గట్టిగా కౌగలించుకున్నాడు.

ముత్తాలు కళ్ళుమూసుకుంది ఒక క్షణం.

రంగడు, సీతారామయ్య,పాండురంగ చౌదరి, వెంకన్న, బ్రహ్మచారి, రామా రావు అందరూ కళ్ళముందు తిరిగారు. 'ఎవరి కౌగిలిలో వున్నా' అన్నినా భ్రమ కలిగింది ముత్తాలుకు.

'పాల సరఫరా అయిపోయిందే' అన్నాడు రంగడు.

'పా-పాల సరఫరా!' అ....అయింది అంది ముత్తాలు.

ముత్తాలు ఎంత అంచమైందో ఆమె మాట నత్తిలో అంతమందం.

ఆమాట అర్థం స్ఫురించక పోయినా జరిగిన సంగతి అర్థనగ్నంగా చెప్పి నట్లయింది ముత్తాలు మగడితో.